## 56. పిల్లల జనాజా నమాజులో చదివే దుఆ

١٦٠- (اللَّهُمَّ أَعِذْهُ مِنْ عَذَابِ الْقَبْرِ)

**160. అల్లాహుమ్మ అ ఇద్‌హు మిన్ అదాబిల్ ఖబ్‌ర్.** [2]

"ఓ అల్లాహ్! అతనిని ఖబ్ర్ యొక్క శిక్షల నుండి రక్షించు"

*ఈ దుఆ కూడా పఠించవచ్చును.*

(اللَّهُمَّ اجْعَلْهُ فَرَطًا وَذُخْرًا لِوَالِدَيْهِ، وَشَفِيعًا مُجَابًا. اللَّهُمَّ ثَقِّلْ بِهِ مَوَازِينَهُمَا وَأَعْظِمْ بِهِ أُجُورَهُمَا، وَأَلْحِقْهُ بِصَالِحِ الْمُؤْمِنِينَ، وَاجْعَلْهُ فِي كَفَالَةِ إِبْرَاهِيمَ، وَقِهِ بِرَحْمَتِكَ عَذَابَ الْجَحِيمِ،

---

2. ((సఈద్ బిన్ అల్ ముసయ్యిబ్ ఇలా అన్నారు నేను అబు హురైరాహ్ వెనక ఒక్క తప్పుకూడా చెయ్యని బాలుడి కొరకు జనాజ నమాజు ఆచరించాను అయితే ఆయన ఇలా అంటుండగా విన్నాను...)) అల్ హదీథ్. అల్ ముఅత్త 1/288లో మాలిక్ ఉల్లేఖించారు, ముసన్నిఫ్ 3/217లో ఇబ్ను అబిషైబహ్, అల్ బైహాఖి 4/9 మరియు అల్ బగవీ యొక్క షరహ్ అస్సున్న 5/357 శోధనలో షుఐబ్ అల్ అర్నావూత్ దీని పరంపరలు సహీహ్ అన్నారు.

وَأَبْدِلْهُ دَارًا خَيْرًا مِنْ دَارِهِ، وَأَهْلاً خَيْرًا مِنْ أَهْلِهِ، اللَّهُمَّ اغْفِرْ لأَسْلاَفِنَا، وَأَفرَاطِنَا، وَمَنْ سَبَقَنَا بِالإِيمَانِ)

**అల్లాహుమ్మజ్ అల్‌హు ఫరతన్, వ దుఖ్‌రన్ లి వాలిదైహి, వషఫీఅన్ ముజాబన్. అల్లాహుమ్మ సఖ్ఖిల్ బిహి మవాజీనహుమా వ అఅదిమ్ బిహి ఉజూరహుమా, వ అల్ హిఖ్ హు బి సాలిహిల్ మూమినీన, వజ్ అల్‌హు ఫీ కఫాలతి ఇబ్రాహీమ, వ ఖిహి బి రహ్మతిక అదాబల్ జహీమ్. వ అబ్‌దిల్‌హు దారన్ ఖయ్‌రన్ మిన్ దారిహి, వ అహ్‌లన్ ఖయ్‌రన్ మిన్ అహ్‌లిహి, అల్లాహుమ్మగ్ ఫిర్ లి అస్ లాఫినా, వ అఫరాతినా, వ మన్ సబఖనా, బిల్ ఈమాని.**[1]

ఓ అల్లాహ్! అతన్ని ముందుగా వెళ్ళి తమ తల్లిదండ్రుల కొరకు అతిధి ఏర్పాట్లు చేసే వాడిగా, పుణ్యనిధిగా, స్వీకార యోగ్యమైన సిఫారసు చేసేవానిగా చేయుము. ఓ అల్లాహ్! అతని ద్వారా వారి పుణ్యాల తూకాన్ని బరువుగా చేయి, మరియు అతని ద్వారా వారి పుణ్యాలను గొప్పవిగా చేయుము. ఇంకా అతన్ని పుణ్య విశ్వాసులైన వారిలో చేర్చు. అతనిని ఇబ్రాహీము పోషణలో చేర్చుము, నీ కారుణ్యంతో అతనిని నరక శిక్ష నుండి కాపాడు. అతని ఇంటికి బదులు మరింత మంచి ఇంటినీ, అతని కుంటుంబం కంటే మంచి కుటుంబాన్నీ ప్రసాదించు. ఓ అల్లాహ్! మా పూర్వీకులనూ, మా ఆధిత్యం కొరకు ఏర్పాట్లు చేసేవారినీ మరియు మా

---

1. చూడుము ఇబ్నుఖుదామ యొక్క అల్ ముగ్నీ 3/416 మరియు అల్ అల్లామ అశ్శైఖ్ అబ్దుల్ అజీజ్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ బాజ్ రహిమహుల్లాహ్ యొక్క అద్దరూస్ అల్ ముహిమ్మలి ఆమ్మతుల్ ఉమ్మహ్ పుట 15.

కన్నా ముందు విశ్వాస స్థితిలో (మరణించిన) వారినీ క్షమించు.

١٦١- (اللَّهُمَّ اجْعَلْهُ لَنَا فَرَطًا ، وَسَلَفًا ، وَأَجْرًا).

**161. అల్లాహుమ్మజ్ ఆల్‌హు లనా ఫరతన్, వ సలఫన్ వ అజ్‌రన్.**[1]

ఓ అల్లాహ్! అతన్ని ముందుగా వెళ్ళి తమ తల్లిదండ్రుల కొరకు ఏర్పాట్లు చేసేవాడిగా, ముందుండి నడిపేవాడిగా మరియు ప్రతిఫలకారకుడిగా చేయుము (బుఖారీ).

---

1. అల్ హసన్ పిల్లలకు ఫాతిహతుల్ కితాబు తో పాటు పఠించేవారు మరియు ఇలా అనెడివారు.....)) అల్ హదీథ్, షరహ్ అస్సున్న 5/357 అల్ బగవీ దీనిని ఉల్లేఖించారు మరియు అబ్దుర్రజ్జాఖ్ సంఖ్య 6588, మరియు అల్ బుఖారీ కితాబుల్ జనాఇజ్, 65లో బాబ్ ఖిరాఅతు ఫాతిహతుల్ కితాబు అలా అల్ జనాజ 2/113.